

"విశ్వకోపం సరస్వతమ్మగారు : ్చారు" అంది మా అమ్మాయి అఖిల.

పూజ పూర్తిచేసుకుని ప్ర ాదం తింటూ నిలబడిన నాకు ఒక్కక్షణం దాని మాటలు అ ంకాలేదు. "సరస్వతమ్మగారు" అంటే ఎవరో అందు పట్టలేదు.

చొక్కా వేసుకుని ముందు ్దిలోకి వచ్చాను. నన్ను చూసి ఆవిడ లేచి నిలబడి "నమస్కా_ర మాష్టారు" అంది.

"నమస్కారం. కూర్చో ి" అంటూ నేను కుర్చీలో కూర్చున్నాను.

ఆవిడ్ని చాలాసార్లు చూశ ు మా వీధిలో—ఇంకా బజా రులో అప్పుడప్పుడు. 'ఆవిడ : ్వరో' అని కుతూహలం కలుగు తుండేది కూడా. ఆవిడపేరు తెలి ిదం ఇప్పుడే నాకు.

ఆవిడ బాగానే వున్న వా ో లెక్క. వయసు ముప్పై అయిదు పైమాట కావచ్చు. చూ ివాళ్ళకి ఆవిడ 'వయస్సులో' ఇంకా బావుండి వుండాలి అనిపిస్తు ి.

"మేం మీ వెనక వీధిలో వుంటామండి. బజారు కెళ్ళా లన్నా, ఎక్కడికి వెళ్ళాలన్నా : ుపైపునుంచే వెళ్ళాలి. మా అమ్మాయి మీ బడిలోనే చదువుతో ి. రోజూ ఇటే వెడుతుంది."

చాలామంది వెడతారిటు. వాళ్ళలో ఆ అమ్మాయెవరో నాకెలా తెలుస్తుంది?

"ఎర్రగా తెలులా వుం ంది. సంచి బుజానవేసుకుని వెడుస్తుంది" అంది నవ్వుతూ ఆవి

గుర్తుకొచ్చింది నాకు. ఆ రువు మోయలేనట్లు ఎప్పుడూ బుజంమీదవే వేసుకుంటుంది.చూడ ానికి ముచ్చటగానూ వుంటుంది. ఇప్పుడనిపించింది—అచ్చం ఈవి ోలికే ఆపిల్ల అని.

"అదొక్కటేనండి నాకు" ని కాసేపాగి "పిల్లల్ని కొట్టే వాళ్ళంటే దానికీ నాకూ భయమే! ంటిభయం వుండాలి గాని కర్ర భయం పెట్టకూడదు పిల్లల్ని. అ మీరు చెబుతారని అంటుంది అది. అందుకే, మీకు శ్రమ కాక ోతే దాన్ని మీదగ్గర చదువుకు పెడదామని. మీరు సరేనంటే చా అదృష్టవంతురాలి 'ననుకుం టాను" అంది.

"శ్రమ ఏముందిలెండి ఇ ులో—చెప్పడం మా వృత్తి ధర్మం" అన్నాను నవ్వుతూ.

ఆవిడా నవ్వింది "బడిలో చెప్పడం వరకే! ఇంటిదగ్గర మీ ఇష్టమే కదు!....మీరు చెప్పే క్లాసులకి దాని క్లాసు చాలా తక్కువను కోండి. అయినా....నా పంచప్రాణాలు దానిమీదే పెట్టుకుంటాను మాస్టారు. దాన్నెవరన్నా ఏమన్నా అంటే భరించలేను. అందుకే మిమత్ల్ని ఇబ్బంది పెడుతున్నాను."

"దానిదేముందండి అలాగే...." మాట పూర్తిచేయకుండానే అఖిల వచ్చింది "అమ్మ పిలుస్తోంది" అంటూ.

లోపలికి వెళ్ళాను.

"బలిచక్రవర్తిగారు మాట ఇచ్చేశారా లేదా ఇంకా?" అనడిగింది.

"మాటవరకూ విన్నదానివి ఇచ్చానో లేదో మాత్రం విన లేదా?"

"సర్లెండిగాని, మీరాపిల్లకి ప్రయివేటు చెప్పేందుకు వీల్లేదు."

"ఎందువలన?"

"అంతే!"

"అదేమిటీ—ఒక్కతే పిల్ల ఆవిడకి. కేకలేయకపోతే అదే చాలు నావిడకి. అడిగినంతా ఇచ్చేలా కనబడుతోంది."

"అడిగినంతా ఇస్తుందనే నా భయం కూడా!....చెప్పేందుకు వీల్లేదు."

"మెల్లిగా మాట్లాడు—అరవకు....నేనప్పుడే మాట యిచ్చే శాను కూడా."

"అవును—చూడగానే మరి లేదనగలరా, వెళ్ళిపోతుందని భయం!"

నాకు చిరాకేసింది. "పిచ్చిమాటలు మాట్లాడకు. ప్రయివేటు ఆవిడక్కాదు, వాళ్ళమ్మాయికి. అదీ చిన్నపిల్ల. చెబుతానని చెప్పాను—చెబుతాను కూడా" అని బయటికి వచ్చేశాను.

ఆవిడ తలవంచుకుని కూర్చునుంది. "మీకు ఇబ్బంది ఏమయినా వుంటే చెప్పకండి మాస్టారు, నేనేమీ అనుకోను" అంది నేలవైపు చూస్తూ.

మా ఆవిడ గొంతు పెద్దది!

"అబ్బే అదేంలేదండి. కాకపోతే నేను చెప్పే పిల్లల క్లాసు వేరు, మీ పిల్ల క్లాసువేరు. అందువలన ప్రత్యేకంగా చెప్పాలిసి వస్తుంది అంతే!" అన్నాను.

ఆవిడ తలెత్తి "మీ ఇబ్బంది నాకు లుసు మాస్టారు. దానికి ఒక్కదానికే చెప్పాలనే నా ఉద్దేశ్యం కూ " అని నవ్వి "పిల్ల ఇంగ్లీషులో కాన్వెంటు పిల్లలా వుండా ి నా కోరిక. మీరు ఇంగ్లీషు చాలా బాగా చెబుతారని అదీ చెపి ంది. ఇంకా కొందరూ చెప్పారు. డబ్బంటారా భగవంతుడి దం వలన నాకా యిబ్బంది లేదు. దాని చదువుకన్న నాక్కావలసింది ు."

ఆవిడ వెళ్ళిపోయాక మా ఆవిడ ద గ్గరకెళ్ళి "ఇప్పుడు చెప్పు నీ అభ్యంతరాలు" అన్నాను నవ్వుతూ.

"తాంబూలాలిచ్చేశాను తన్నుకు వమన్నట్లుంది" అంది.

"అదే నీకున్న జబ్బు. అంతా డొ కతిరుగుడు వ్యవహారం నేరుగా మాట్లాడవు."

"మీరు నేరుగా మాట్లాడారుగా అది ాల్లెండి" అంది.

మర్నాడు ఆ పిల్ల ప్రయివేటుకి వ స్తుందేమోనని చూశాను-రాలేదు. అప్పుడు నా కనిపించింది " ్రైములో రావాలో నేనావిడకి చెప్పలేద"ని. ఆ తరువాత ోజునా రాకపోవడంతో ఒకవేళ ఆవిడ మనసు బాధపడి పంపడం దేమోనన్న అనుమానం కలిగింది.

సాయింత్రం బడినుంచి రాగానే జారు వెడుతున్నట్లుగా బయలుదేరి మా వెనక వీధిలోకి వెళ్ళాను. నేను ఎక్కువ కుతూహలం చూపుతున్నానన్న అనుమానం మా ఆవిడకి రావడం నా కిష్టంలేదు.

వీధిలో ఆ మూలనుంచి ఈ మూ వరకు తిరిగాను. వాళ్ళ ఇల్లేదో నాకు తెలియదుకదా! ....తిరిగి వచ్చే బోతుంటే "మాస్టారు" అన్న పిలుపు వినబడింది. చూస్తే ఆవిడ లబడివుంది ఒకింటి ముందు.

ఆ ఇల్లు చాలా ఖరీదుగా వున్నది. అంత యింట్లో ఆవిడ వుండి వుంటుందన్న ఊహ నాకు రానందు! నాకే నవ్వొచ్చింది.

"లోపలికిరండి మాస్టారు" అంటు ఆవిడ లోపలికి దారి తీసింది.

హాల్లో సోఫాసెట్టు, టీపాయ్. తల లకి కర్టెన్స్—చాలా అందంగా వుంది.

నేను కూర్చోగానే ఒకాయన లో కి వచ్చి "మీరేనన్న మాట అమ్మాయి మాస్టారు. నమస్కారం తల్లికి, పిల్లకి కూడా మీరంటే చాలా గౌరవం. మా భారతికి రం వచ్చింది అందు వలన రాలేదు ప్రయివేటుకి" అన్నాడు.

"అరే, అలాగా" అన్నాను.

ఆయన కాసేపు మాట్లాడకుండా ఊ కుని తరువాత "ఇంకొకరు మనల్నిగురించి చెప్పేలోపల మనమే నల్నిగురించి చెప్పేసుకోవడం మంచిదని నా నమ్మకం. మనకా వలసిన వాళ్ళు మనల్ని గురించి అభిప్రాయాలు ఏర్పరచుకోకుం నే 'ఉన్న విషయం' చెప్పేయడం మంచిది కదండీ....ఆల్ రైట్ నాకు మా సరస్వతి—అంటే మీతో మాట్లాడినావిడ—రెండవ భార్య! భార్యకాదని, మామధ్యగల సంబంధం కేవలం ఒళ్ళు పొ ెత్తిన సంబంధమేనని మీకు చెబుతారు. నమ్మకండి. ఆవిడ భార్య. నాకు మొదటి భార్య వుంది, పిల్లలూ వున్నారు, ఈవిడ-ంటే ఈ సరస్వతి—నన్ను వలలో వేసుకుందని కూడా చెబుతా . అదీ నమ్మకండి. నాకై నేను మనస్ఫూర్తిగా ఈ సంబంధం పెట్టుకున్నాను.

నా భార్య, పిల్లలకి కావలసింది నా డబ్బు. అది వాళ్ళకిస్తున్నాను. నాక్కావలసింది మనశ్శాంతి-అది నేనిక్కడ పొందుతున్నాను. నేను కాలేజీలో లెక్చెరర్‌గా పనిచేసి రిటరయియ్యాను.

ఈవిడ—అంటే ఈ సరస్వతి—నానుంచి ఏనాడూ డబ్బు ఆశించలేదు. నేనివ్వనూ లేదు.

మా ఇద్దరికీ ఒక్కతే పిల్ల—భారతి. అదంటే సరస్వతికి ప్రాణం. నేనంటే గౌరవం. అదండీ విషయం" అని ఆపాడు.

నాకేం మాట్లాడాలో అర్థం కాలేదు. అలా చూస్తుండిపోయాను. అంతలో సరస్వతిగారు కాఫీ తెచ్చి "తాగండి మాస్టారు" అనడంతో తెప్పరిల్లాను.



ఆయన లేచి "వస్తాను మాస్టారు, నాకు ఆరోగ్యం బాగుండడం లేదు. కాసేపు పడుకుంటాను" అని లోపలికి వెళ్ళిపోయాడు.

"నలుగురిలో నాకూ ఒక స్థానం కల్పించాలని ఆయన తాపత్రయం. అది అసంభవం అని చెప్పినా వినిపించుకోరు" అంది ఆవిడ నవ్వుతూ.

ఇంటికొచ్చాక మా ఆవిడ దగ్గర చేరాను మెల్లిగా. అన్ని విషయాల్లో తల దూర్చడం నా కిష్టం ఉండదుగాని ఒక సమస్య అంటూ ఎదురయితే సహజంగా నాకూ దానిపట్ల కుతూహలం ఉంటూ ఉంటుంది.

"ఏమిటోయ్ ఏమిటి విశేషాలు?" అనడిగాను నవ్వుతూ.

"మీరే చెప్పాలి. కొత్త కొత్త వాళ్ళతో పరిచయాలు అయ్యాయి. వాళ్ళ పిల్లలు రాకపోతే ఇంటికి వెళ్ళి కనుక్కు రావడం అలవాటయింది. ఇంకా విషయాలు చెప్పేందుకు నేనెవతిని" అంది విసురుగా.

నా కాశ్చర్యం వేసింది. "నీ దుంపతెగ, నిన్ను సెంట్రల్

పి.ఐ.డి.గా వేయాలే. పూర్తిగా ంధికొచ్చేశాను గాని ఎవరా సరస్వతి, ఏమా కథ?" అని నవ్వి ావిడ నా కన్న చాల పెద్దదిలే భయపడకు" అన్నాను.

అదికూడా నవ్వింది "పెద్దది నుకనే ఊరుకున్నాను. లేక పోతే ఇందాకా తమరటు వెళ్ళగానే ంకొచ్చేదాన్ని. అయినా అటు వంటి బుద్ధికల వాళ్ళకి వయసుతో ని త్తం లేదు" అంది.

నేనేమీ మాట్లాడకుండా ఊరు న్నాను.

చివరికి అదే అంది "మీ సర త్వతమ్మగారి మొగుడుగారు మా సువర్చల మొగుడు."

"అంటే?" అన్నాను.

"మా సువర్చల అని ఉంది ండి. మా అమ్మకి పినతల్లికి మనమరాలు. దాని మొగుడు ఆ మహా భావుడు. అయిదుగురు పిల్లలు కాటోలు దానికి. లెక్చరర్ చేస్తుండేవా ు. సయోధ్యగానే ఉండేవాళ్ళు. అయినా ఈ మగాళ్ళని నమ్మేదేవిటి. పరోబొమ్మ దొరికేదాకా ఎంత యినా ప్రేమగా ఉండగలరు. అవకా వాదులు."

ఊరుకున్నాను. ఈ మధ్య నయిత్రుల నవలల్లోని విసుర్లు దీనికీ వంటపడుతున్నాయనిపించింది

"ఈవిడ__సరస్వతమ్మ ా__ ఈవిడగారు పూర్వం ఇంటర్‌దాకా వెలిగించి తప్పారుట. వర్చల మొగుడు ఆవిడకంట పడ్డాడు. తన ఆకర్షణకి పడిపోయే క్షణాలు ఆయనలో కనబడ్డాయి లాగుంది ఆవిడకి...."

నేను అడ్డం పడ్డాను. "అస ి, వాళ్ళకిద్దరికీ పరిచయం ఎలా గయింది?"

"ఇప్పుడు మీకిద్దరికీ ఎలా యింది?"

"నోరు ముయ్యవోయ్."

"అప్పట్లో మనమిక్కడ ఉ కేవాళ్ళం కాదు. మా సువర్చలా వాళ్ళుండేవాళ్ళు ఇదే ఇంట్లో. ఈ స్వతమ్మగారికి చదువుకోవాలని మనసయిందిట.అదీ ఆవిడ ప్లానన్న ాట. అందుగ్గాను మా సువర్చల మొగుడ్ని మించిన లెక్చరర్ ఈ కంలో లేడని అందరూ చెప్పా రుట. ఆయన్ని అడిగింది "చదు చెప్పండి. మీ పేరు చెప్పుకుని చదువుకుంటాను__ఆ పుణ్యం య త్తూ మీదే" నని.

ఈయనా చిన్నతనంలో కొ వం సరదా పురుషుడేనట. మా సువర్చలకూడా రానున్న ప్రమాద పసిగట్టలేక పోయింది. పాపం.

అంతే ఆ చదువు చదువు ాయనే వాళ్ళింటికి వెళ్ళి చెప్పడం వరకు వచ్చి చివరికి "ఆవిడ రెండవ భార్య" అని ఆయన చెప్పడందాకా వచ్చింది.

లబ్బున గోలెత్తింది సు ర్చల. వినేదెవరు? ఇల్లు మార్చి దూరంగా ఇల్లు తీసుకుంది దక ాతాడేమోనని. అసలు ఇంటికి రావడం మానుకున్నాడు. డబ్బు మాత్రం అడిగినంత__తన జీతం యావత్తూ ఇస్తాడు. మొన్న రిటై యాక వచ్చినదంతా సువర్చలకే ఇచ్చేశాడుట.

"ఏమి స్తేఏం, మొగుడు ప యి సొమ్మయిపోయాక? అసలది కనుక ఊరుకుంది. నేనయితే ఏం స్తానో తెలుసా?"

"ఏం చేస్తావేమిటి?" అన్నా ను లేచి నిలబడుతూ.

"పిల్లల్ని తీసుకుని దాని ి ముందు నిలబడి కిరసనాయిలు పోసుకు చస్తాను. దాంతో వాళ్ళిద్ద ని పట్టుకెళ్ళి జైల్లో పెడతారు."

"ఏడిశావులే" అంటూ ఇవతలికి వచ్చేశాను.

రోజు ప్రయివేటుకి వచ్చేది భారతి. మొదట చాలా__అతి శ్రద్ధగా__చెప్పబోయాను. కాని ఆ పిల్ల తీరు చూశాక నేనలా చెప్ప డంలో ఉపయోగం లేదేమో ననిపించింది.

అంత చిన్న పిల్లకి ఆ ముందుచూపు ఎలా వచ్చిందో అని పించింది__

చదువుమీద శ్రద్ధ తక్కువ. తక్కువే కాదు. అస్సలు లేదనే చెప్పాలి. ఆటలయావ. మొదట మా ఇంటికి వచ్చినప్పుడు నా పిల్లలు ఎవరన్నా కంస్త్రారేమోనని చూసింది. కాని వాళ్ళు వాళ్ళ చదువులతో సతమతమవుతుండటం వలన కొత్త పద్ధతి కనుక్కుంది.

గోడలమీద పాకే చీమలతో ఆటలాడుతుంది. వాటి బారులో మధ్య పెనిసిల్ అడ్డం పెట్టడం. గండుచీమ అయితే అగ్గిపెట్టిలోకి ఎక్కించడం. వాళ్ళ ఇంటినుంచి తెచ్చిన చీమలని ఇక్కడి చీమల బారులోకి వదిలి వాటి రియాక్షన్ చూడటం__ఇవీ ఆ పిల్ల చేసే పనులు. దీనికోసం కావలసినంత సరంజామా యావత్తూ వాళ్ళ ఇంటి నుంచే తెచ్చుకునేది.

ఆ అమ్మాయి తెలివి ఇంకా ఎందులో అన్న అనుమానం రావచ్చును. అసలు పిల్లల్ని కొట్టి చదువుచెప్పే స్వభావంకాదు నాది. దానికి తోడు వాళ్ళమ్మచేత కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేయించింది. "మీరు కొట్టరని మీ దగ్గరకు వచ్చాను" అని. ఇప్పుడా మంచి పేరును వదులుకోవడం నాకూ ఇష్టంకాదు కదు!

చిన్నపిల్ల. అంతగా తోమి చదువు చెప్పడం అనవసరమని పించింది. గబ్బుగలవాళ్ళు. అన్నిటికీ మించి ఆడపిల్ల. ఈ కారణాల వలన నేనూ చూసీ చూడకుండా ఊరుకుని నా కనీస కర్తవ్యం మాత్రం చేస్తుండేవాడిని.

ఆ తల్లికీ, పిల్లకీ కూడా అదే నచ్చింది!

"రేపుదయం మా నాన్నగారు మిమ్మల్నొకసారి మా ఇంటికి రమ్మన్నారు మాస్టారు" అంది ఒకరోజు.

"అలాగేలే" అన్నాను. అన్నట్లుగానే మర్నాడు వాళ్ళింటికి వెళ్ళాను. ఆయన్ని చూస్తే నాకు ఆశ్చర్యం వేసింది. ఇదివరకు నేను చూసినదానికీ యిప్పటికీ ఆయనలో చాలా మార్పు వచ్చింది. మనిషి బాగా నీరసించి ఉన్నాడు__జీవచ్ఛవం అంటారే అలా!

"అదేమిటి, ఇంత సుస్తీ చేసినా నాకు కబురంపలేదు" అనడిగాను. నిజంగానే ఆయన్ని చూస్తే జాలేసింది.

నవ్వాడు ఆయన పేలవంగా. "కబురు చేస్తే వచ్చే మనిషి కనుకనే కేవలం అవసరం వచ్చినప్పుడు కబురెడదామని ఊరు కున్నాను మాస్టారు. రానివాళ్ళకోసం మాత్రం చాలా ముందునుంచే కబుర్లు పెడుతూనే ఉన్నాను" అన్నాడు.

నేనేమీ మాట్లాడలేదు. ఆయన అన్నది ఆయన ఉమ్మడి కుటుంబం గురించి అని తెలుస్తూనే ఉంది.

"మాస్టారూ, మీరు నాకొక మాట ఇవ్వాలి. పిల్లకి ట్యూషన్‌కి పెట్టి ఇంతంత బరువులు వేస్తున్నాడు ముసలాడు అని అనుకోకండి."

"చెప్పండి, ఫరవాలేదు."

"నేను ఏ క్షణాన్నయినా పోవచ్చు."

"ఛ, ఛ అలా అనకండి."

"వినండి__ఎనీ మూమెంట్. నా పిల్లలు, భార్యకోసం కబు

రంపాను. ఎవ్వరూ రాలేదు. బహుశ నే పోయాక చూసేందుకు మాత్రం రావచ్చు వాళ్ళు."

నేను కాసేపు తటపటాయించి "పోనీ మిమ్మల్ని అక్కడికి తీసుకు వెళ్ళమంటారా?" అన్నాను.

"నో. నేను చేసింది రైటో, తపో ఇప్పుడనవసరం. నాకీ ఇంట్లో మనశ్శాంతి దొరికిందని నేనంటాను. అది ఎవ్వరూ నమ్మరు—ఒళ్ళు పొగరంటారు; తీసేయండి....అయితే నా డబ్బు వాళ్ళకి నచ్చినప్పుడు నేనెందుకు కావలసి రావడంలేదు? వాళ్ళని నే నేనాడూ ఇబ్బంది పెట్టలేదు. వదిలేయండి....

నాక్కావలసింది ఏమంటే, నేను పోయాక సరస్వతి వంటరి దయిపోతుంది. డబ్బుంది, కాని మనిషి తోడు యంలేదు. దయుంచి మీరు నా శవం తాలూకు తతంగం అంతా అయ్యేదాకా నడుం కట్టి నిలబడాలి ఆవిడ పక్కన. అదే నా కోరిక.

"ఛలేవారే. మీరు నిక్షేపంగా ఉంటారు. ఊరుకోండి" అన్నాను బాధపడి.

అంతలో ఆవిడ వచ్చింది లోపలినుంచి "ఇవేం మాటలండి మాస్టారూ. రోజల్లా" అంది విసుగ్గా.

అయితే నేను ఆయన మాటకి "అలాగేలెండి" అని మాట ఇచ్చేదాకా ఆయన ఆధోరణి వదల్లేదు. ఆ తరువాత నాతో మరి



మాట్లాడనూ లేదు. అటు తిరిగి పడుకున్నాడు. నేను లేచి ఇవతలికి వచ్చేశాను.

తరువాత సరస్వతమ్మగారితో అన్నాను "పోనీ మీరు వెళ్ళి ఆవిడిని పిలిచి రాకపోయారు" అని.

"నేను వెళ్ళకుండా ఉంటానా మాస్టారూ. నాకెంత బాధగా ఉందనుకుంటున్నారు ఈ పరిస్థితి" ఆవిడ కళ్ళలో నీళ్ళు తిరుగుతున్నాయి.

నేను తల తిప్పుకున్నాను.

కాసేపాగి ఆవిడే అంది "నేను చేసింది తప్పే—కాదనను; నా స్వార్థం కోసం చేశాను—నిజమే; అయితే నాకింత శిక్ష వస్తుం దనుకోలేదు. చాలాసార్లు వారికి చెప్పాను "మీ ఇంటికి మీరు వెళ్ళి పొండి" అని. ఆయన వినలేదు "నన్ను ఇంట్లోంచి పొమ్మంటే పోతాను" అనేవారు. ఆ మాట నేనెలా అంటాను....మీకు నా విషయం అంతా అతుకుల కథలా అనిపించచ్చు మాస్టారు; ఆ తెగి పోయిన ముక్కలు కూడా చెబుతాను వినండి.... ఆయనకి నేను రెండవ భార్యనయినట్లే నాకూ ఆయన రెండవ భర్త!" అంది.

నాకీ విషయం తెలియదు. మా సరోజ నా కెప్పుడూ చెప్ప లేదు. అందుకే "అలాగా" అన్నాను.

"అవునండి. నాకు పదహారో ఏట పెళ్ళయింది....మేం చాలా బీదవాళ్ళం. మా దూరపు బంధువులు ఒక ముసలి దంపతులుండే వాళ్ళు—వాళ్ళకి పిల్లలులేరు. ఆవిడ తమ్ముడు మా ఇంటి పక్క నుండేవాళ్ళు. తరుచు అక్కడికి వచ్చేవాళ్ళు వాళ్ళిద్దరూ. అప్పుడు నేను వాళ్ళతోనే ఉండేదాన్ని. అయిన వాళ్ళు, పెద్దవాళ్ళు అన్న ఉద్దేశ్యంతో వాళ్ళున్నన్ని రోజులూ వాళ్ళకి కావలసిన పనులు నేనే చేసేదాన్ని. అందుకే వాళ్ళకి నేనంటే చాలా ఇష్టంగా ఉండేది. నన్ను క్షణం వదిలేవాళ్ళు కాదు.

తరువాత వాళ్ళొకబ్బాయిని పెంచుకున్నారు. ఆ పెంపకంలో ఒక షరతు. నన్ను ఆ అబ్బాయి పెళ్ళి చేసుకోవాలన్నదిట; అంతగా ఇష్టమన్నమాట వాళ్ళకి నేనంటే. ఆడపిల్లని అవడంవలన నన్ను పెంచుకోలేక, మగపిల్లాడిని పెంచుకునీ నన్ను వాళ్ల ఇంటి కోడలుగా చేసుకున్నారన్నమాట.

ఆ పెంపుడు కొడుకు కూడా నన్ను చూడగానే చేసుకునేం దుకు ఒప్పుకున్నాడు

దత్తత, తరువాత మా పెళ్ళి వైభవంగా జరిగిపోయాయి ఈ ఇంట్లోనే. తరువాత మూడునెలలు తిరక్కుండానే ఇదే ఇంటిలో నన్ను చేసుకున్నాయన పోయాడు—రోడ్డుమీద లారీ ఆక్సిడెంటులో దెబ్బతిని ఆసుపత్రిలో పోతే శవాన్ని ఇంటికి తెచ్చారు.

నాకన్న, మా అత్తగారు మావగారు ఎక్కువగా బాధపడ్డారు నా గురించి. "నీ జీవితం నాశనం చేశామమ్మ" అని ఏడిచేది మా అత్తగారు. ఆయన లోలోపల కుళ్ళి కృశించి పోయారు.

మళ్ళీ మరో కుర్రాడిని పెంచుకుని నన్నిచ్చి పెళ్ళి చేద్దామని మహా ప్రయత్నం చేశారు ఇద్దరూ కూడా. దత్తతకి ఒప్పుకున్నారు గాని నన్ను చేసుకునేందుకు ఒప్పుకోలేదు కొందరు. రెండికీ ఒప్పు కున్నవాళ్ళు వీళ్ళకి నచ్చలేదు.

నన్నుగురించి ఆలోచిస్తూనే అలా మంచం ఎక్కి— పోయారు మామగారు. ఆయన పోయిన ఏడాదిలోగా ఆమె పోయింది.

ఆ ఆస్తికి వారసురాలినయానుగాని ఎవరికీ ఏమీ కాలేక అలానే వుండిపోయాను. అప్పటికి నా వయసు పాతికనుకుంటాను. ఎందు కంటే వయసుగురించి ఆలోచించే అవసరం లేకపోయింది నాకు.

ఈ ఇల్లు అమ్మేసి వచ్చి తమతో వుండమని నా పుట్టింటి వాళ్ళు వత్తిడిచేశారు. అయితే నా కిష్టంలేకపోయింది. ఈ ఇంటితో సంబంధం అంతతేలిగ్గా వదిలేది కాదనిపించేది. ఈ ఆస్తి నా కిచ్చిన పోయినవాళ్ళకి ఈ ఇల్లంటే ప్రాణం;

నావైపు వాళ్ళు నన్ను విపరీతంగా గౌరవించడం మొద లెట్టారు. నన్ను మంచో నిచ్చేవారుకాదు, కూచోనిచ్చేవారుకాదు;

అయితే ఒక్క రోజూ నా గురిం ఆలోచించేవారూ కాదు! ఒకవేళ ఎవరయినా "దాని జీవితం అ అయిపోవడమేనా?" అని అంటే వెంటనే ఆ మాటని కొట్టిపారే వాళ్ళు "ఛ అవేం మాటలు. దానికేం తక్కువ. అపరలక్ష్మి. కా పినంత బలగం మేమంతా వుండగా మళ్ళీ ఈ సంసార లంపటం ానికెందుకు. మనం అనుభ విస్తున్నాం చాలు" అని.

నేను "సుఖం"గా ఇలా పె డువారి బ్రతకడమే వాళ్ళకి కావలసింది. నా డబ్బుతో చెల్లెళ్ళు ళ్ళి చేసుకున్నారు. అన్న దమ్ములు చదువుకున్నారు. వాళ్ళూ ళ్ళు చేసుకున్నారు. వీరూ వారూ అందరూ పిల్లల్ని కనసాగారు.

అప్పటికి నాకు ముప్పయి వ చ్చయనుకుంటాను — దాటా యేమో కూడా. అప్పుడు నాలో ఒ కోరిక బయలుదేరి క్రమంగా బలపడసాగింది. అది నాకూ సంతాన నా జీవితానికి ఒక ఆశ కావా లన్నది! ఏ విధంగానయినా అది ధించాలన్న పట్టుదల పెరగ సాగింది. మాతృత్వం అంటే తెలుసు ావాలి.

దానికి మార్గం?

నా గురించి ఎవరూ ప్రయత్న చేయరన్నది తేలిపోయింది. నాకు అప్పుడే పెద్దరికం ఆపాదించేశా నా వాళ్ళు? నేనలా ఉండడం వాళ్ళకి సుఖంకదా! నా డబ్బంతా వాళ్ళ వుతుంది!

అయితే నా స్థితి ఏమిటి?.. చదువుకోవాలి. నలుగురిలోకి ప్రవేశించాలి. చదువుకున్న మగాళ్ళల ఆదర్శాలు, విశాల భావాలుగల వాళ్ళు ఉంటారు. వాళ్ళని నేనే వెత క్కోవాలి అలా వెతుక్కోవా లంటే నేనూ చదువుకోవాలి!

ఆ నిర్ణయానికి రాగానే నాదారి నేనీ ఊరొచ్చేశాను. "మీక్కా వలసిన డబ్బు పంపిస్తుంటాను. 'పె ాన్ని' అయిపోతున్నాను కద ఇక జీవితశేషం ఆ ఇంట్లోనే గడుపు ను" అంటే వాళ్ళు సమాధాన పడ్డారు.

నాకు చదువుచెప్పేందుకు స్టర్లు కావాలి. ఆ పేటలో ఈయన కనబడ్డారు. నా ఉద్దేశ్యం మె ట కేవలం చదువుకోవడమే! మా ఇంటికి వచ్చి చదువుచెప్పేవా ఈయన. మొదట నా చదువు ధ్యాసలోపడి ఆయన్ని గమనించేదా కాను.

అయితే ఒకరోజు హఠాత్తు గ్రహించాను ఆయన నాపట్ల ఆకర్షితుడయ్యాడని-నేనంటే చాలా ఇష్టపడుతున్నాడనీను.

అప్పుడు నాకో ఊహ కలి ది. అది తప్పే కావచ్చును. కాని నా అంతిమ ధ్యేయం మాతృ ం చూసుకుంటూ బ్రతికేందుకు నాకూ ఒక్క సంతానం కావాలి— గయినా, ఆడయినా సరే! అప్పుడు నా జీవితానికీ అర్థం ఉం ది. అంతేగాని నేను కోరేది శారీరక సుఖం కాదు.

ఆయన చాలా తెలివిగలవా మంచి అలవాట్లు కలవారు. అందం, ఆరోగ్యం కలవారు. ఇంత న్న నా క్కావలసిందేమిటి?

మెల్లిగా ఆయనకి నేను దగ్గ యాను....

అయితే జరిగిన పొరపాటు ఆయన నన్ను వదల్లేని స్థితికి రావడం. అది నేను ఊహించినిది. ఆయన్ని ఆయన సంసారం నుంచి దూరంచేయడం నా ఉద్దేశ్యం ాదు. కాని అదే అనుకోకుండా జరిగిపోయింది.

"నాకు నా ఇంట్లో శాంతి ప. సరస్వతీ, అది ఈ ఇంట్లో దొరుకుతోంది" అనేవారు. నేను ఆయన్ని బలవంతాన బయటికి నెట్టలేను కదా?

పైగా స్త్రీ సహజమయిన బలహీనత నన్ను లోబరుచుకుంది! ఫలితం ఆయన ఆ ఇంటికి వెళ్ళకుండా ఇక్కడనే ఉండిపోవడం.

భగవంతుడు అనుగ్రహించాడు—నాకు భారతి పుట్టింది, నా ప్రాణం, నా జీవితం, నా సర్వస్వం అదే!

నేను పాపినే—కాదనను మాస్టారు. అయితే చపల చిత్తం మాత్రం లేదు నాకు. అందరూ అనుకునేట్లు మగవాళ్ళని ఆకర్షించే మనిషిని కాను. అసలు నాకా ఊహే రాదు. నా కోరిక భగవంతుడు అనుగ్రహించాడు. నాకింకేం కావాలి?" అని నవ్వి "అందుకే నా కనిపిస్తుంటుంది మాస్టారు. మీ ఇంటికి వచ్చి మా మరదలుతో చెప్పాలని "అమ్మాయ్, మీ ఆయన నాకు తమ్ముడులాంటి వాడు. నువ్వేం భయపడకు" అని అంది.

నేనూ నవ్వేశాను. నిజానికి ఈవిడ వచ్చి చెప్పినా మా ఆవిడ నమ్మదు. ఇదేదో కొత్తనాటకం అనుకుంటుంది! మగవాడిని ఆడది జన్మలో నమ్మదేమో ఖర్మ!

ఇంటికొచ్చాక జరిగినదంతా చెప్పాను మా సరోజకి. దాని ముఖం కోపంతో ఎర్రగా అయిపోయింది. "జీతం అంతా వాళ్ళకే ఇచ్చానన్నాడు గాని ఆడదానికి కావలసింది ఏమిటో గ్రహించలేదా ఆ మాత్రం లెక్చెరర్ చేశాడు పైగా!.... తనభర్త పరాయివాడ యాక ఎంత డబ్బిస్తే మాత్రం ఏం లాభం? ఇంకా వచ్చి చూడలేదని గుంజుకుంటున్నాడు. ఏనాడయితే దాన్ని వదిలాడో ఆనాడే మా సువర్చలకి ఈయన చచ్చిన వాడితో సమానం" అని నా ముఖం లోకి చూసి "అవునండీ, బ్యాంకులో డబ్బుంది. అది మనదయి నప్పుడు సంతోషంగాని కానప్పుడు అక్కడెంత ఉంటే మనకేం లాభం .... దాని జీవితం నాశనం చేశాడు .... చావనీయండి"



అంది కపిగా.

నాకు భయం వేసింది దాని కోపా కి.

మరుసటిరోజు నిజంగానే ఆయ పోయాడు. నేను వెళ్ళి నిలబడ్డాను. నన్ను చూసి ఆ పేటలోని ాలామంది వచ్చారు కూడా. ఆయన పిల్లలుట వాళ్ళూ వచ్చారు. య ా నిలబడి చోద్యం చూస్తున్నట్లు చూడసాగారు.

నేను మధ్యలో భారతిని తీసు మా యింటికి వచ్చాను "చూడు సరోజా, ఈ పిల్లకి అన్నం " అన్నాను మా ఆవిడ్ని పిలిచి.


అది ఆ పిల్లని నిశితంగా చూసి "అయితే ఇదేనన్నమాట ఆవిడ ప్రాణం, జీవితం, సర్వస మూను" అంది.

నాకు నవ్వొచ్చింది. "అదేమిటే మనింటికి రోజూ వస్తోందిగా ఈరోజు కొత్తగా చూపినట్లు మాట్లాడు న్నావు?" అన్నాను.

"ఇంతవరకు నేను సరిగా చ లేదు. అంత అవసరమూ రాలేదు సరా?....బాగానే ఉంది తెల్లా!"

పనులన్నీ పూర్తయి సాయంత్ర కి ఇల్లు చేరుకున్నాను.

ఆ తరువాత రెండుమూడుసార్ల ళ్ళి ఆవిడని చూసి వచ్చాను కాని నాకూ భయంగానే ఉంది మా అ ఎక్కడ అనుమానపడుతోందని ఇన్నాళ్ళు అంటే ఆయనొక న్నాడని దాని ధైర్యం, మరి ఇప్పుడాయన లేడుగా!



కొన్నాళ్ళు పోయాక భారతి మళ్ళా రావడం మొదలెట్టింది ప్రయివేటుకి, అయితే నేను కూడా నా జీవితాన్ని బాగు పరుచుకునే ఉద్దేశంతో ఎమ్. ఏకి కట్టడం వలన నా ధ్యాసకూడా చదువు మీదికి మళ్ళింది. అది పాసయి ఎక్కడన్నా లెక్చెరర్ కావాలని నా కోరిక. ఎన్నాళ్ళని ఈ బడి పంతులు గిరి!

బడి, ఇల్లు, ప్రయివేట్లు, రాత్రులు చదువుకోవడం—వీటితో జీవితం పరమ యాంత్రికంగా తయారయింది.

ఒకరోజు భారతి చాకలెట్లు ఇచ్చింది "నిన్న నా పుట్టినరోజు మాస్టారు" అంటూ.

"అందుకా నిన్న రాలేదు నువ్వు. అదిసరే, నిన్న పుట్టిన రోజయితే ఈరోజు ఇస్తున్నావేమిటి?" అన్నాను నవ్వుతూ.

"నిన్న మానాన్నగారు పోయినరోజు కదా మాస్టారు" అంది.

"అప్పుడే ఆయనపోయి ఏడాది అయిందన్నమాట" అని ఆశ్చర్యం వేసింది. నాకు ఒక్క రోజులా గడిచిపోయిందీ మధ్య కాలం.

"అందువలన నా పుట్టినరోజు మా అమ్మ చేయదని తెలిసి మా అక్కయ్యలు తీసుకు వెళ్ళారు నన్ను"

"అక్కయ్య లెవరు?

"మా అక్కయ్యలండి...." అని కాసేపాగి "నాకన్నా పెద్ద వాళ్ళు లేరండీ—వాళ్ళు" అంది.

ఒక్కసారి నాకు గుర్తుకొచ్చింది "అంటే మీనాన్నగారి...."

"అవును మాస్టారు, ఈ బట్టలు కూడా వాళ్ళు కుట్టించినవే" అంది బట్టలు చూపిస్తూ.

"అదిసరే, వాళ్ళు మే ఇంటికి వచ్చారా నిన్న?" అనడిగాను.

"ఎప్పుడో వచ్చారుగా మాస్టారు" అంది.

"నువ్వు వెళ్ళావా వాళ్ళింటికి?"

"చాలాసార్లు వెళ్ళాగా."

"మరి అమ్మ?"

"అమ్మని వాళ్ళు పిలవరు, అమ్మరాదు."

నాకంతా కలగా ఉంది "ఇదంతా ఎప్పటి నుంచి?"

"నాన్నగారు పోయినరోజు రాత్రి నేను వాళ్ళ ఇంట్లోనే ఉన్నాగా! భయపడతావు రమ్మన్నారు. నిజంగా నాకు అమ్మని చూస్తే భయం వేసింది మాస్టారు"

"ఇప్పుడో?"

"ఇప్పుడూ భయంగానే ఉంటుంది మాస్టారు. మాట్లాడదు. నవ్వదు." అంది దిగులుగా.

"మరి అక్కడ—వాళ్ళ ఇంట్లో?"

దాని ముఖం విప్పారింది "అక్కయ్యలు, అన్నయ్యలు—. రోజంతా ఆటలు ఆడుకుంటాం. హాయిగా ఉంటుంది. కేరమ్‌బోర్డు, రింగ్."

"మీ అమ్మనడిగితే అన్నీ కొనిస్తుంది. ఇక్కడే ఆడుకోవచ్చునుగా" అన్నాను.

"ఇక్కడ నాతో ఎవ్వరూ ఆడరుగా మాస్టారు. అక్కడయితే...."

నేనిక వినలేదు. నా కనవసరవ ౹ున వివరాలు ఇవన్నీ. ఏ గూటి పక్షి ఆ గూడు చేరుతుందంటారు గుమ్మంవైపు చూసేసరికి మా సరోజ నిలబడి ఉంది అక్కడ.

"ఏమిటి శిష్యురాలితో చదువుమా కబుర్లలో పడ్డారు" అంది నవ్వుతూ.

"మీ సువర్చలా వాళ్ళ దగ్గరే ఎక్కువసేపు ఉంటోంది. తని ప్పుడు" అన్నాను.

"అలాగా!" అని నవ్వింది సరోజ.

తరవాత కొన్నాళ్ళకి ఈ ప్రయి ట్లన్నీ మానే స్తేగాని చదువు కునే టైము కుదరదన్న నిర్ణయానికి వచ్చాను.

అందుకే ఒకరోజు సరస్వతమ్మగారింటికి వెళ్ళాను. ఆవిడ పూర్తిగా మారిపోయింది. ముఖంలో ఎవరకటి కళలేదు.

"ప్రయివేట్లన్నీ మానేద్దామను ంటున్నానండి. నేనూ పరీ క్షలకి కట్టాను" అన్నాను.

"చెప్పిందండి భారతి....అయి ఇప్పుడు చెప్పించుకునేం దుకు దానికీ తీరిక ఉండటం లేదు లెం' అంది.

"అదేం?" అన్నాను.

"మీ చదువు ధ్యాసలో మీరు పనించడం లేదు గానీండి మాస్టారు. అది రోజూ ట్యూషనుకి వస్తోందా ఇదివరలోలా?" అనడిగింది.

ఆలోచించాను. ఆవిడ చెప్పిం నిజమేనని గ్రహించాను. సిగ్గు వేసింది కూడా.

"ఇప్పుడు దానికి క్షణం తీరు కలేదు మాస్టారు. బడి అవ గానే వాళ్ళ అక్కయ్యల దగ్గరకు ళ్ళిపోతుంది. వస్తే రాత్రికి ఎవరయినా తీసుకొచ్చి దింపుతారు. లే మర్నాడు బడివేళకి సైకిలు మీద తీసుకొస్తారు అన్నయ్యలు. భో ం చేసేవస్తుందిలెండి.

అది-వాళ్ళ వస్తువేటండి మాస్ట రు! నేనొక్కదాన్నే పరాయి దాన్నిట!" అని నవ్వి "పైగా ఏ న్నారో తెలుసా మాస్టారు, అప్పటిమంచీ వీళ్ళదగ్గిరే పెరుగుతే నికి పెళ్ళి చేయడం తేలికట! నా దగ్గరేవుంటే 'నా'లాంటి వాళ్ళే చే కోవాలిట" అంది.

నేనేమీ మాట్లాడలేదు.

"నిజమేలెండి మాస్టారు. ళ్ళు చెప్పిందే రైటుకదు! పోనీలెండి ఎక్కడున్నా దాని అభి వృద్ధికోరే మనిషిన్నేనని అది గ్రహిస్తే చాలు....ఇక్కడ దానికి తో దుట" అని నవ్వింది.

ఆ నవ్వులో జీవంలేదు. సర్వ ం కోల్పోయిన దానిలావుంది ఆవిడ.

జాలేసింది నాకు.

పరీక్షలకి చదవడం, వ్రాయడ పాసవడం—అందునా క్లాసు రావడం. దేశం అంతా ఉద్యోగంక సం వేటాడుతూ చివరికి నా తపస్సు ఫలించడం అన్నీ క్రమేణా జరిగిపోయాయి.

రాజధాని పట్టణం చేరుకున నాకు కాలం గడవటానికి



లోటేమి ఉండేదికాదు. కొత్తఊరు, కొత్తఉద్యోగం, కొత్తస్నేహాలు ఈ హడావుడిలో పడివున్న నన్ను ఒకసారి రోడ్డుమీద ఒకమ్మాయి పలకరించింది.

పరికించి చూస్తే భారతి! పెద్దదయిపోయింది. ఖరీదయిన బట్టల్లో అందంగా వుంది.

"అదేంటి మాస్టారూ, గుర్తు పట్టలేకపోయారు" అంది కిల కిల నవ్వి.

"లేదమ్మా. చాలా పెద్దదానివయ్యావు గద! అందువలన. ఇక్కడికెప్పుడు వచ్చావు?" అన్నాను.

"అదేంటి సార్, మేమిప్పుడిక్కడే వుంటున్నాము" అంది.

"అయితే అమ్మ ఆ ఇల్లు అమ్మేశారా?"

ముఖం చిట్లించింది "అమ్మ అక్కడే వుంటుంది సార్. నేనిక్కడ అమ్మా వాళ్ళ దగ్గిరే వుంటున్నాను. పెద్దక్కయ్యకి బాంకులో ఉద్యోగం. అన్నయ్యకు కూడా బాంకులోనే! అయితే ఇద్దరివీ వేరువేరు బాంకులు. చిన్నన్నయ్య రిసెర్చి చేస్తున్నాడు...."

ఆపిల్ల చెప్పే మాటలు నాకేమీ వినబడడం లేదు....ఎక్కడో ఆ మారుమూల ఊళ్ళో, జనసంచారం ఎక్కువగా లేని ఆ పేటలో నిర్మానుష్యమయిన ఆ వీధిలో వంటరిగా—అంత ఇంటిలోనూ వంటరిగా—కూతుర్ని తలుచుకుంటూ, రాని ఆ కూతురు కోసం ఎదురు చూస్తూ కూర్చునివున్న సరస్వతమ్మగారు నా మనసులో కద లాడింది. గుండె బరువెక్కింది.

"వస్తాను సార్" అంటూ పక్కనున్న ఫ్రెండ్సుతో వెళ్ళి పోతున్న భారతిని అలా చూస్తుండిపోయాను....

రాత్రి మా సరోజతో అన్నాను "భారతి, అదే నీ శిష్యురాలు కనబడింది ఈ రోజు. ఇక్కడే వుంటోందిట" అన్నాను.

ఆశ్చర్యపడుతుందనుకున్న సరో॰ అతి సాధారణంగానే ఉండడం చూపి నాకాశ్చర్యం వేపింది.

"నాకు తెలియదనా చెబుతున్నారు. మా సువర్చలక్కయ్య వాళ్ళు ఇక్కడే వుంటున్నారు—ఇప్పు॰ ౦ ఖర్మ చాలాకాలం అయింది వాళ్ళు వచ్చి. భారతి అప్పటి ౦ంచీ వాళ్ళ దగ్గరేగా వుంటుంది."

"చాలా తెలివిగా ఆ పిల్లను ఆవిడ ౦గ్గరనుంచి లాగేశారు" అన్నాను నవ్వుతూ.

సరోజకి కోపం వచ్చేసింది "అష ౦ లాగేయరూ, మా సువర్చల దగ్గరనుంచి దీని భర్తని మీ సర॰ తమ్మ లాగేయలేదూ॰ వీళ్ళూ అదేపని చేశారు. ఇప్పుడావిడికి తెలిసి స్తుంది మనిషి విలువ॰" అని ఆగి "పెళ్ళికూడ చేయబోతున్నారు ౦తులుగారూ" అంది నవ్వుతూ.

నేను తెల్లబోయాను. అంతలో ఏ దో మా ఆవిడ అన్న మాటలు, ఆ సంఘటన గుర్తుకొచ్చాయి. ౦రతిని "అయితే ఇదే నన్నమాట ఆవిడ ప్రాణం, జీవితం, సర్వస ౦్వమూను" అంది సరోజ భారతి నాన్నపోయిన రోజున....

ఒక్కసారి నా ఆలోచనస్థంభించి పో ౦నట్లయింది. అయితే ఇదంతా ప్లానుప్రకారం జరిగిందన్న మాట. ఆయన పోయిన రోజు నుండి ప్రారంభం అయింది. ఆ పిల్లని మచ్చి ౦ చేపి ఆవిడికి దూరం చేశారు. అయితే ఈ ప్లానంతా వేయించింది ౦ా సరోజా॰


రావణాసురుడి ప్రాణరహస్యం చెప్పినవాడు విభీషణుడని అంటారు. సరస్వతమ్మ ప్రాణరహస్యం చెప్పింది—ఛళ్లున గుర్తు కొచ్చింది నేనేనని॰ సరస్వతమ్మగారి ప్రాణం, జీవితం, సర్వస్వం భారతేనని సరోజకి చెప్పిన వాడిని నేను॰

సైన్సులో గరిమనాభి అని వుంది, ఆధారపీఠం నుంచి గరిమనాభి ఎంత దూరం అయితే ఆ వస్తువు నిశ్చలత అంత తగ్గుతుందున్నది సిద్ధాంతం. అసలు ఆ గరిమనాభిని మొత్తం పక్కకి లాగేస్తే—ఆ వస్తువు పడేపోతుంది॰

భారతిని పక్కకిలాగి వాళ్లు ఇది సాధించారు....

కొన్నాళ్లకి మాట వరసకి చెప్పినట్లు చెప్పింది మా సరోజ "మీ సరస్వతమ్మగారు చావుబ్రతుకుల మధ్య వున్నారుట. భారతిని తీసుకుని మా సువర్చలా వాళ్లు ఆ ఊరు వెళ్లారు" అని.

అలా నిలబడిపోయాను. నా మనస్సు వికలమయిపోయింది. ఆమె ఈ స్థితికి నేనూ నా పాత్ర నిర్వహించాననిపించింది.




దీపావళి సందర్భమున మా శుభాకాంక్షలు

ఫోన్స్ : 769 24 / 74195

అల౦కార్ స్టీల్ సామానులు

షోరూం : ౦ూరు రోడ్డు, గవర్నరు పేట, విజయవాడ—520 002.

కార్ఖానా : రాజరాజేశ్వరి పేట, విజయవాడ—520 001.

గృహోపయోగమునకు మరియు ఆఫీసు ఉపయోగమునకు
క ౦లసిన నాణ్యమైన స్టీలు సామానులు, ఉడెన్
ఫర్నిచర్, సోఫా కంబెడ్స్, సోఫాలు
తయారుచేయుదుము.

ఓరి౦ ౦ంట్ అండ్ రంజన ఫ్యానులకు డీలర్స్.

ఇన్ ౦ల్ మెంట్ పద్ధతిపై కూడా సప్లయి చేయబడును.